
DD9 వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, అక్టోబర్ 27, 2025

# యువతకు ఉపాధి కల్పించడం నా బాధ్యత

- స్వయం కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యం
- పిల్లలకు మంచి విద్య అందించాలి
- అడవుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి
- చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, వెదురు సాగు వంటి ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

4లో





# కలెక్టర్ గారూ... మీకేం చెప్పినా ప్రయోజనముండదా?

## పాలనాధికారిగా మీ పనితీరు ఇలా ఉంటే ఎలా?

- రైతు ఘోష పై మౌనమేల
- జిల్లాను ఇసుక మాఫియా ఇష్టానికి వదిలేశారా..
- ఇసుక అక్రమార్కుల అడ్డగోలు దందాపై నిర్లక్ష్యమేల..?
- ఇసుక తవ్వకాల వెనుక అంతా అవినీతి తంతే
- అక్రమార్కుల ఇష్టారాజ్యంగానే ఇసుక తవ్వకాలు
- వ్యవసాయ భూములను నష్టపోతున్న రైతులు
- మీకు ఫిర్యాదు చేసిన స్పందించలేదంటూ వాపోతున్నారు

ఎందుకో జిల్లా పాలనాధికారి పనితీరుపై ఏదో ఒక రకమైన విమర్శలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. ప్రజల పక్షాన ఉండాల్సిన ఆ అధికారి అంటి ముట్టని ధోరణితో స్పందన లేకుండా ఉండటం వల్ల అక్రమార్కుల బరితెగింపు చర్యలు అడ్డు అదుపు లేకుండా సాగిపోతున్నాయి. సామాన్యుల ఫిర్యాదులపై సదరు అధికారి పెద్దగా స్పందిస్తున్న పరిస్థితులు లేకపోవడంతో జిల్లాలో దొడ్డిదారి దందాలకు నియంత్రణ లేకుండా పోయింది. ముఖ్యంగా ములుగు జిల్లాలో ఇసుక మాఫియా పెట్రేగిపోతున్నా జిల్లా కలెక్టర్ కు ఆ విషయంపై ఫిర్యాదులు చేసిన పెద్దగా స్పందించడం లేదని విమర్శలు మాత్రం తీవ్రంగానే ఉన్నాయి ఓ రకంగా జిల్లాను ఇసుక మాఫియా కు ధారాదత్తం చేసినట్లుగానే ఇక్కడ అధికారుల పనితీరు కనిపిస్తుంది ఇసుక దొడ్డిదారి వ్యవహారాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా మౌనాన్ని పాటించడమే లక్ష్యంగా పెట్టుకున్న అధికారుల తీరుపై జిల్లా వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి నైతికతను తాకట్టు పెడుతూ అధికారులు వ్యవహరిస్తున్న ఈ నిర్లక్ష్యపు ధోరణి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక మాఫియా కారణంగా తమ పంట పొలాలు కోతకు గురై నష్టపోతున్నామంటూ న్యాయం చేయమని ఓ రైతు ఇటీవల జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఈ మేరకు ఆ రైతు తన గోడును పాత్రికేయులు దృష్టికి తీసుకువచ్చారు.

- డిడి 9 వార్త, ములుగు

2లో




7లో

## డివిజన్ల వారీగా భూ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

- ప్రజల సౌకర్యార్థం ఈ మేరకు చర్యలు
- భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

## లొంగుబాటు దిశగా మావోయిస్టులు

- కాంకేర్ లో నలుగురు డీవీసీఎంలతో సహా 21 మంది మావోయిస్టుల లొంగుబాటు



5లో



## ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్డెన్ సెర్చ్

- మేడారం మహా జాతర పరిసరాలలో నేరాల నియంత్రణకు చర్యలు
- అనుమానితుల ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా చెక్
- పసర సిఐ దయాకర్

4లో



# కలెక్టర్ గారూ..

# మీకేం చెప్పినా ప్రయోజనముండదా?






## పాలనాధికారిగా మీ పనితీరు ఇలా ఉంటే ఎలా..?

- రైతు ఘోష పై మౌనమేల
- జిల్లాను ఇసుక మాఫియా ఇష్టానికి వదిలేశారా..
- ఇసుక అక్రమార్కుల అడ్డగోలు దందాపై నిర్లక్ష్యమేల..?
- ఇసుక తవ్వకాల వెనుక అంతా అవినీతి తంతే
- అక్రమార్కుల ఇష్టారాజ్యంగానే ఇసుక తవ్వకాలు
- వ్యవసాయ భూములను నష్టపోతున్న రైతులు
- మీకు ఫిర్యాదు చేసిన స్పందించలేదంటూ వాపోతున్నారు

**డిడి 9 వార్త ములుగు :** ములుగు జిల్లాలో పాలనాపరమైన వైఫల్యాలు జిల్లాకు శాపంలా మారాయి. ఇక్కడ జిల్లా కలెక్టర్ ఇసుక అక్రమార్కులకు సంబంధించి ఏ ఫిర్యాదు చేసిన ఆయన పెద్దగా పట్టించుకోవడం లేదంటూ విమర్శలు వెల్లి వెతుతున్నాయి. ఇటీవల వెంకటాపురం మండలానికి చెందిన త్రినాధ్ అనే ఒక రైతు ఇసుక తవ్వకాల కారణంగా తన పంట పొలం కోతకు గురై తీవ్రంగా నష్ట పోతున్నానంటూ తనకు న్యాయం చేయాలని కోరుతూ ములుగు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.. అయితే ఆ ఫిర్యాదు పట్ల ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతు ఆవేదన చెందుతున్నాడు. ఇసుక మాఫియా కారణంగా తమకు జీవనాధారమైన వ్యవసాయ భూమి కోతకి గురవుతుందంటూ వాపోతూ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని తన గోడును విలేకరుల దృష్టికి తీసుకొచ్చాడు.

### నచ్చిన చోట ఇసుక తవ్వేస్తున్నారు

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక లో ఇసుక రీచ్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అధికారులు సర్వేలు చేసి నిర్దేశించిన ప్రాంతంలో కాకుండా తమకు నచ్చినట్లుగా నచ్చిన ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు చేపట్టడం వల్ల వ్యవసాయ భూములకు తీరని నష్టం వాటిల్లుతుందనే ఫిర్యాదు కలెక్టర్ కు వెళ్ళింది. మండలంలోని ఆలుబాక కు చెందిన త్రినాధ్ అనే వ్యక్తి కి సంబంధించి 10/3,63/1 సర్వే నెంబర్లలో ఉన్న భూమి ఇసుక అక్రమ తవ్వకాల కారణంగా కోతకు గురవుతోంది ఆ ప్రాంతంలో ఇసుక తవ్వకాలు చేపడుతున్న బినామీ కాంట్రాక్టర్లు నిర్దేశించిన ప్రాంతంలో కాకుండా ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ ఇసుకను తవ్వుతున్నారని గోదావరిలోకి నేరుగా మిషన్లు తీసుకెళ్లి అక్రమ పద్ధతిలో ఇసుక తరలిస్తున్నట్లుగా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో బాధిత రైతు పేర్కొన్నాడు. ఇసుక రీచ్ ల ద్వారా ఆదివాసీలకు ఉపాధి కల్పించాలని నిబంధనలు ఉన్నప్పటికీ ఇక్కడ ఇష్టారాజ్యంగా నేరుగా గోదావరిలోకి మిషన్లు తీసుకెళ్లి డైరెక్ట్ గా టిప్పర్లలో ఇసుకను డంప్ చేస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు ఇసుక మాఫియా తమకు అనుకూలమైన చోట నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు చేపట్టడంతో సమీపంలో ఉన్న పంట పొలాలు కోతకు గురవుతూ వ్యవసాయ భూముల విస్తీర్ణం తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇసుక రీచ్ లో ఉన్న ప్రతి చోట ఇదే రకమైన తంతు కొనసాగుతోంది సొసైటీలకు ఇచ్చిన నిర్దేశిత ప్రాంతాల్లో కాకుండా బినామీ కాంట్రాక్టర్ల అనుకూలతను బట్టి ఇసుక తవ్వకాలు సాగిపోతున్నాయి మాఫియా ద్వారా భారీగా ముడుకులు అందుకుంటున్న అధికార యంత్రాంగం ములుగు జిల్లా ని అవినీతి జిల్లాగా మార్చేసి మాఫియాకు గుండు గుత్తగా విమర్శలు వెలువెత్తుతున్నాయి






### కలెక్టర్ గారు ఇదే న్యాయం

ఇసుక మాఫియా కారణంగా తమ పంట పొలాలు కోతకు గురవుతున్నట్లుగా ఒక రైతు తన గోడును ములుగు జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్న ఫలితం లేదంటూ వాపోతున్న నేపథ్యంలో ఈ వ్యవహారంలో పాలనాధికారి తీరును ప్రజలు తప్పుపడుతున్నారు. సామాన్యుల ఫిర్యాదుల పట్ల కలెక్టర్ మౌనంగా ఉండడం అది ఇసుక మాఫియా కనుకూలంగా మారడం పట్ల ఆరోపణలు వెలువెత్తుతున్నాయి ములుగు జిల్లా వ్యాప్తంగా ఇసుక మాఫియా అడ్డగోలుగా వ్యవహరిస్తూ జిల్లా పాలనను తమ చెప్పు చేతల్లో ఉంచుకొని ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శల నేపథ్యంలో ఇప్పటికైనా కలెక్టర్ రైతు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



# తులసమ్మ చెరువు మరమ్మతులకు అటవీ శాఖ వెంటనే పర్మిషన్ ఇవ్వాలి

- **ఆలస్యం చేస్తే ఆందోళనలు తప్పవు -- ప్రభుత్వాన్ని హెచ్చరించిన సీపీఎం**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 26 (డిడి9 వార్త)**

తులసమ్మ చెరువు మరమ్మతులకు అటవీ శాఖ అధికారులు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని మాజీ డీసీసీబీ చైర్మన్, సీపీఎం సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్ ప్రభుత్వాన్ని, అటవీ అధికారులను డిమాండ్ చేశారు. ఈ చెరువు ద్వారా మూడు గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందని, క్లియరెన్స్ నిలిపివేయడం వల్ల సుమారు 600 ఎకరాల ఆయకట్టుకు నష్టం కలుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈరోజు దుమ్ముగూడెం మండలం పావులూరిపేట గ్రామంలో సొసైటీ డైరెక్టర్ ఉబ్బా భద్రయ్య అధ్యక్షతన జరిగిన సీపీఎం పార్టీ గ్రామ జనాల బాడి సమావేశంలో రవికుమార్ మాట్లాడారు. తులసమ్మ చెరువు మరమ్మతులకు అనుమతి ఇచ్చి, స్థానిక ఆదివాసీ రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

**మిషన్ కాకతీయ నిధులు నిలిపివేత.**

గతంలో మిషన్ కాకతీయ పథకం కింద తులసమ్మ చెరువు మరమ్మతులకు ప్రభుత్వం రూ. 90 లక్షలు కేటాయించిందని, అయితే అటవీ శాఖ అనుమతులు లేవనే కారణంతో ఆ పనులు నిలిపివేయడం జరిగిందని రవికుమార్ గుర్తుచేశారు. ఇది కొత్తగా నిర్మిస్తున్న చెరువు కాదని, గతంలో కూడా మూడుసార్లు మరమ్మతులు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులు అర్థం చేసుకోవాలని సూచించారు. చెరువు మరమ్మతులకు తక్షణమే పర్మిషన్ ఇవ్వకపోతే, రానున్న కాలంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని, అటవీ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, మండల కమిటీ సభ్యులు సరియం కోటేశ్వరరావు, కూరం వీరభద్రం, సరియం ప్రసాద్, శాఖ కార్యదర్శి మడివి అర్జున్, అపక రామకృష్ణ, ఉబ్బా రాంబాబు, గ్రామ పూజారి సరియం సీతారామయ్య, గ్రామ పటేల్ అబ్బా అర్జున్, కుంజా వీరస్వామి, మాజీ వార్డ్ మెంబర్లు ఉబ్బా వెంకటేశ్వర్లు, మడకం వీరభద్రం, నరసయ్య, సోందే సుబ్బయ్య, సరియం వెంకటేశ్వర్లు, పాయం చంటి, రాందాస్, కుంజా వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిందితుడు పై పీడియాక్ట్ నమోదు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 25, డిడి9 వార్త**

నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడి జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులలో నిందితుడిగా ఉన్న సపావత్ వెంకన్న అనే వ్యక్తిపై ఇల్లందు పోలీసులు పీడియాక్టును నమోదు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు ఇల్లందు డిఎస్పీ చంద్రభాను సలహాలతో ఇల్లందు సీఐ సురేష్ కాశీరామ్ తండా, కేసముద్రం మండలం, మహబూబ్బాద్ జిల్లాకు చెందిన నిందితుడు వెంకన్నపై పీడియాక్ట్ నమోదుకై ఉన్నతాధికారులకు తగిన పత్రాలను సమర్పించారు. అక్రమార్జనే ధ్యేయంగా అలవాటుగా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నిందితుడు వెంకన్న పై ఇల్లందు, భద్రాచలం హైదరాబాద్ రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తనపై ఉన్న కేసులలో ఖమ్మం సబ్ జైలులో ఉన్న నిందితుడిపై పీడియాక్టును అమలు చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల నుండి పీడియాక్ట్ ఉత్తర్వుల కాపీనీ అందుకున్న ఇల్లందు సీఐ సురేష్ నిందితుడిని చర్లపల్లి జైలుకి తరలించి అక్కడి అధికారుల సమక్షంలో నిందితుడికి అందజేశారు. ఇలాంటి నేరస్తుల వలన ఎంతో మంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అందుకే వీరిపై పీడియాక్ట్ లను నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. గంజాయి సమూల నిర్మూలన కోసం జిల్లా పోలీస్ శాఖ తరపున చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే కార్యక్రమాన్ని చేపట్టి అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు, జిల్లా ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలవాటుగా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి, వారిపై కూడా పీడియాక్టులను నమోదు చేయనున్నామని తెలియజేసారు. నిందితుడు సపావత్ వెంకన్నపై పీడి యాక్ట్ నమోదయ్యేలా కృషి చేసిన ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, ఇల్లందు సీఐ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.




# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం..

- **ములుగు జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి డా. దనసరి అనసూయ సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు......**
- **మీరు ప్రజలకు చేస్తున్న సేవలు , ప్రజా సంక్షేమం పట్ల మీకున్న శ్రద్ధ అభినందనీయం .... మీ హయంలో మా మండలంలో అభివృద్ధి బాటలో పరుగులు తీస్తుంది...**
- **తాడ్వాయి మండలం లో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రీ సీతక్క గారి చొరవతో 20 నెలలలో అభివృద్ధి పథంలో ముందింది...**

**తాడ్వాయి (అక్టోబర్ 26 డిడి 9 వార్త ) :-**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.....

మేడారం సమ్మక్క సారలమ్మ 2026 జాతర సందర్భంగా గత ప్రభుత్వ పాలకులు చేయలేని అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మన రాష్ట్ర మంత్రి సీతక్క గారి చొరవతో కాళ్వపల్లి నుండి ఊరట్టం వరకు బీటీ రోడ్డు 5 కోట్ల రూపాయలతో మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. అదే విదంగా ఇందిరా నగర్ నుండి స్మశాన వాటిక వరకు 1.50 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేశారు , రంగాపురం నుండి కొత్తపల్లి గ్రామం వరకు 1కోటి రూపాయలతో బీటీ రోడ్డు మంజూరు చేశారు , మరియు నూతనంగా మండలంలోని వివిధ గ్రామాలలో 66 సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. గత ప్రభుత్వంలో తాడ్వాయి మండలాన్ని దత్తత తీసుకొని కల్లి బొల్లి మాటలు చెప్పి ఓట్ల కోసం వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండలంలో ఏం అభివృద్ధి చేశారో మండల ప్రజానీకానికి చెప్పాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని , అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్చుకోలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు అని అన్నారు.

పల్లెలలో రహదారుల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ రోడ్లు మంజూరు చేయడం వల్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రీ సీతక్క గారికి కృతజ్ఞతలు , ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు....

ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు , మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ , సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్ది రెడ్డి , రంగరబోయిన జగదీష్ , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , మండల నాయకులు తోట శ్రీ రాములు , మొక్క దుర్గయ్య , తుమ్మల మల్లేష్ , రహమాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.




# సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వార్షిక సమావేశం

**పెద్దపల్లి, అక్టోబర్ 26 (డీడీ9 వార్త):**

హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎంపీఎఫ్ ప్రాంతీయ కమిషనర్-I శ్రీ వంశీధర్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ పి. చిరంజీవి (కొత్తగూడెం) ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

సమావేశంలో వారు మాట్లాడుతూ, భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ (జీవన్ ప్రమాన్) పై అవగాహన కల్పించేందుకు సీఎంపీఎఫ్ సంస్థ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రిటైర్డ్ అధికారుల సౌకర్యార్థం, సీఎంపీఎఫ్ అధికారులు మరియు సింగరేణి మేనేజ్‌మెంట్ కలిసి కొత్తగూడెం కోల్ బెల్ట్ ప్రాంతాలతో పాటు హైదరాబాద్‌లో కూడా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ శిబిరాలను నిర్వహించనున్నట్లు వివరించారు. సభ్యులకు జీవన్ ప్రమాణ్ యాప్ మరియు ఉమాంగ్ యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికేట్ రూపొందించే విధానాన్ని వివరిస్తూ, స్వీయ పెన్షన్ మరియు వితంతు పెన్షన్ పొందుతున్నవారు ఈ సదుపాయాన్ని సులభంగా ఉపయోగించుకోవచ్చని సూచించారు. సభ్యులు లేవనెత్తిన రివైజ్డ్ పిపిఓ కాపీలు, వితంతు పెన్షన్ క్లెయిమ్‌లు మరియు ఇతర ఫిర్యాదుల పరిష్కారం అంశాలపై అధికారులిద్దరూ వివరణ ఇచ్చారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలను ఎప్పుడైనా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అలాగే వారు ఫోన్ ద్వారా లేదా ప్రత్యక్షంగా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశానికి అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవరావు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి శ్రీ జె.వి. దత్తాత్రేయులు, ఇతర ఆఫీస్ బేరర్లు మరియు దాదాపు 200 మంది రిటైర్డ్ అధికారులు, హాజరైన సభ్యులంతా సంతోషం వ్యక్తం చేసి, సీఎంపీఎఫ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# నేడు ఐటీడీఏ లో గిరిజన దర్బార్

- **అధికారులు సకాలంలో హాజరు కావాలి: పీఓ బి. రాహుల్**

**భద్రాచలం, అక్టోబర్ 26 (డిడి 9 వార్త):**



భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) కార్యాలయంలో సోమవారం నాడు 'గిరిజన దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేయాలని ఆయన కోరారు.

ఈ గిరిజన దర్బారు సమావేశానికి ఐటీడీఏ పరిధిలోని అన్ని శాఖల యూనిట్ అధికారులు తప్పనిసరిగా సకాలంలో హాజరుకావాలని ఆయన అధికారులను ఆదేశించారు. గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పీఓ రాహుల్ కోరారు.

# సిపిఐ శత జయంతి ముగింపు వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు

- **పేదల పక్షాన పోరాడే పార్టీ సిపిఐ -- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 26 డిడి9 వార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత జయంతి ముగింపు వేడుకలు ఖమ్మంలో డిసెంబర్ 26న కని విని ఎరుగని రీతిలో జరగనున్నాయని, ఈ ఐదు లక్షల మంది జనాభాతో, 40 దేశాల ప్రతినిధులతో జరుగు సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ గారు ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ నేపథ్యంలో రావులపల్లి రవికుమార్ నాయకత్వంలో ఆదివారం ఉదయం దుమ్మగూడెం మండలం, రామకృష్ణాపురం గ్రామంలో ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఇల్లు ఇల్లు కరపత్రాలు పంచుతూ, ఫండ్ క్యాంపైన్‌ను నిర్వహించారు.

ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ... 100 సంవత్సరాల ప్రస్థానంలో సిపిఐ అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించిన మహోన్నత పార్టీ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం నడిపి, రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని ఉద్ఘాటించారు. 'దున్నేవానికే భూమి' నినాదంతో దొరల గడీలను బద్దలు కొట్టి, పేదవాడికి భూములు పంచిన ఘనత సిపిఐ పార్టీది అని గుర్తుచేశారు. అధికారం ఉన్నా, లేకున్నా, పేద ప్రజల పక్షాన నిలబడి, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని స్పష్టం చేశారు.

డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరుగు భారీ బహిరంగ సభకు సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు, సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, నోముల రామిరెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కురుసం ప్రసాద్, కాటిపోయిన వెంకటేశ్వర్లు, రాచకొండ సురేష్ మరియు రామకృష్ణాపురం గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం నా బాధ్యత : కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, అక్టోబర్ 25, డిడి9 వార్త**

స్వయం కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యం అని, పిల్లలకు విద్య అందించడం ద్వారా కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిలో విశేష మార్పు తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం పాల్వంచ మండలంలోని బంద్రుగొండ పంచాయతీ పరిధిలోని కోయగట్టు గొత్తికోయ గ్రామాన్ని సందర్శించిన ఆయన, గ్రామీణ ప్రజలతో ముచ్చటించి అభివృద్ధి చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి గ్రామంలో మట్టితో ఇటికలు తయారీ విధానాన్ని స్వయంగా ప్రదర్శించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతీ చిన్న పనికీ ప్రభుత్వంపై ఆధారపడకుండా, స్వయం కృషితో ముందుకు సాగాలని గ్రామస్తులను ప్రోత్సహించారు. ఉదయం పూట ఖాళీ సమయాన్ని వినియోగించి, వారు స్వయంగా ఇటుకలు తయారు చేసుకుని గ్రామంలో పాఠశాల భవనం నిర్మాణానికి ఉపయోగించుకోవాలని సూచించారు. అడవుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అటవీ ప్రాంతంలో చెట్లు నరకకుండా ఉపాధి హామీ పథకం ద్వారా ప్రత్యామ్నాయ జీవనాధారాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో గ్రామస్తులు చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, వెదురు సాగు వంటి ఉపాధి మార్గాలను ఎంచుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని ఆయన తెలిపారు. భావి తరతరాల అభివృద్ధికి విద్యే పునాది అని పేర్కొంటూ, గ్రామంలోని పిల్లలు చదువులో ముందుకు సాగేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. చదువుకున్న యువతకు ప్రభుత్వం అందించే స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలను ఉపయోగించుకుని స్వయం ఉపాధిని సాధించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కలిగిన యువతను ఉపాధి అవకాశాలతో కలిపే బాధ్యతను నేను స్వయంగా తీసుకుంటాను అని కలెక్టర్ అన్నారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల చొరవతో పాటు అధికారుల కృషి కూడా అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీఓ పోరండ్ల రంగా, ఆర్ఐ ప్రసాద్, అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్, ఈసీలు రాజు, తిరుపతయ్య, గ్రామ కార్యదర్శులు నారాయణ, ప్రవీణ్ కుమార్, శంకర్, రాములు తదితర అధికారులు పాల్గొన్నారు.





# ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్డేన్ సెర్చ్

- **పసర సిఐ దయాకర్.**

**తాడ్వాయి (అక్టోబర్ 22డిడి 9 వార్త) :-**

మేడారం మహా జాతరను పురస్కరించుకొని జాతర పరిసరాలలో నేరాల నియంత్రణకు ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి చర్యలు తీసుకుంటున్నామని , సమాజంలో నానాటికీ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో భాగంగా ప్రజలు అప్రమత్తం చేసేందుకు గ్రామాల్లో కార్డేన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు పసర సీఐ దయాకర్ తెలిపారు.

తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ పరిసరాలలో కొత్తగా రెండు రోజుల క్రితం ఏర్పాటయిన గుడిసేలలో పోలీసులు కార్డెన్ చర్చ్ నిర్వహించారు. జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు సిఐ దయాకర్ ఆధ్వర్యంలో సిసిఎస్ సిఐ బండారి కుమార్, తాడ్వాయి,పసర ఎస్ఐ లు, కమలాకర్,శ్రీకాంత్ రెడ్డి, ప్రొహిబిషనరీ ఎస్ఐలు మధుకర్, సతీష్ ఆంజనేయులు,ఎర్రయ్య సిసిఎస్ పోలీసులు పస్రా మేడారం తాడ్వాయి సివిల్ పోలీసు సిబ్బంది తో అనుమానితులను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా చెక్ చేశారు.మూడు నెలల ముందే మేడారం పరిసర ప్రాంతాలలో గుడిసెలు వేసుకొని ఉండడం జాతకాలు చెప్తామని అమాయక ప్రజలను డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నారని సమాచారం మేరకు అందరిని



తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. వీరందరూ కూడా వేములవాడ సిరిసిల్ల ప్రాంతాలకు చెందిన వారని మేడారం పరిసర ప్రాంతాలలో నేరాల నివారణ కోసం ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్, సివిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఫలించిన సిపిఎం పోరాటం

- జడ్ వీరభద్రపురంలో మిషన్ భగీరథ పనులు ప్రారంభం.
- ఇంటింటికీ పైప్‌లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్న అధికారులకు సీపీఎం అభినందనలు

**దుమ్ముగూడెం అక్టోబర్ 26 డిడి9 వార్త**




ఇంటింటికీ మిషన్ భగీరథ త్రాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు కోసం సిపిఎం చేసిన సుదీర్ఘ పోరాటం ఫలించింది. జడ్ వీరభద్రపురం గ్రామంలో పైప్‌లైన్ల పనులను జేసీబీ సాయంతో అధికారులు ఈరోజు ప్రారంభించారు.

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి మాట్లాడుతూ, తమ పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు అధికారుల దృష్టికి ఇంటింటికి పైపులైన్లు వేయాలనే వినతి పత్రాలు సమర్పించిన ఫలితంగానే ప్రభుత్వం, అధికారులు స్పందించారని తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటికి త్రాగునీరు మిషన్ భగీరథ ద్వారా అందించడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. పనులు ప్రారంభించినందుకు సంబంధిత ప్రభుత్వ అధికారులకు సిపిఎం పార్టీ తరఫున ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అంజుపాక మాజీ ఉపసర్పంచ్ సొందే కొండ బాబు, కోటేశ్వరరావు, శ్రీను, భద్రయ్య, చిట్టిబాబు, నరసింహారావు, శ్రీరాములు, వెంకటేశ్వరావు, కన్నయ్య, భీమయ్య, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ప్రచారంలో పెద్దపల్లి జిల్లా బిజెవైఎం నాయకులు

**పెద్దపల్లి, అక్టోబర్ 26 (డీడీ9 వార్త):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక ప్రచారంలో పెద్దపల్లి జిల్లా బిజెవైఎం నాయకులు పాల్గొని బీజేపీ అభ్యర్థికి మద్దతుగా తీవ్రంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిజెవైఎం ఇన్‌చార్జ్ బద్రి దేవేందర్ పటేల్ ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన దేవేందర్ పటేల్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఒంటెద్దు పోకడలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కనువిప్పు కావాలి. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి” అని దేవేందర్ పటేల్ అన్నారు. ప్రచార కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ సెల్ నాయకులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్, స్టేట్ ఇన్‌చార్జ్ నవీన్ కుమార్, యూసఫ్‌గూడా ఇన్‌చార్జ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం

- 70 మందికి పరీక్షలు, ఐదుగురికి కొత్తగా వ్యాధి నిర్ధారణ

**భద్రాచలం అక్టోబర్ 26 డిడి9 వార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఆదివారం కేసీఆర్ కాలనీలోని డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరంలో సుమారు 70 మంది స్థానిక ప్రజలు రక్త పరీక్షలు చేయించుకున్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు షుగర్ వ్యాధి ఉందో లేదో నిర్ధారించి, ఎంత శాతం షుగర్ ఉందో తెలియజేశారు. వ్యాధి ఉన్న వారు, లేనివారు పాటించాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు, చికిత్స విధానాలపై లయన్స్ క్లబ్ సభ్యులు అవగాహన కల్పించి, అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ముఖ్యంగా, తమకు షుగర్ లేదనుకున్న ఐదుగురు వ్యక్తులకు ఈ కేంద్రంలో తొలిసారిగా వ్యాధి నిర్ధారణ జరిగింది. వారికి తదుపరి పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకత, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం కార్యదర్శి సిద్ధారెడ్డి, సభ్యులు సోమరౌతు శ్రీనివాస్, హరిచ్చంద్ర నాయక్, పరిమి సోమశేఖర్, జిందా, నరసింహ చారి పాల్గొన్నారు. ప్రగతి డయాగ్నస్టిక్స్ సిబ్బంది పరీక్షలు నిర్వహించగా, స్థానికంగా ఆవుల సుబ్బారావు గారు ఏర్పాట్లకు సహకారం అందించారు. ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.





## స్థానిక ఎన్నికలకు బీఆర్ఎస్ సమరశంఖం

- ప్రభుత్వం వైఫల్యాలే ప్రధాన అస్త్రం – దుమ్ముగూడెం మండల కన్వీనర్ కణితి రాముడు
- దుమ్ముగూడెంలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

**దుమ్ముగూడెం అక్టోబర్ 26 డిడి9 వార్త**

రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సన్నద్ధం కావాలని బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్ కణితి రాముడు పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారి పిలుపు మేరకు, ఆదివారం నాడు మండల కేంద్రమైన లక్ష్మీనగరంలోని పార్టీ కార్యాలయంలో ఆయన గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కణితి రాముడు మాట్లాడుతూ, రాబోయే గ్రామ సర్పంచ్, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు సమరశంఖం పూరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గ్రామాల్లో కనీసం వీధి లైట్లు కూడా వెలగని దుస్థితికి గ్రామ పంచాయతీలను ఈ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని విమర్శించారు.

గత కేసీఆర్ గారి పాలనలో గ్రామ పంచాయతీలు కళకళలాడేవని, తెలంగాణలోని గ్రామ పంచాయతీలు అభివృద్ధిలో దేశంలోనే ముందున్నాయని గుర్తు చేశారు. అయితే, ప్రస్తుత పాలనలో పంచాయతీలు వెలవెలబోతున్నాయని, ఎన్నికలు నిర్వహించే స్థితిలో కూడా ఈ ప్రభుత్వం లేదని ఆరోపించారు. గ్రామ పంచాయతీల పాలన కుంటుపడి, సమస్యల వలయంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ వైఫల్యాలను, గ్రామ పంచాయతీల దుస్థితిని ప్రధాన అస్త్రంగా చేసుకుని ఎన్నికలకు పార్టీ క్యాడర్ సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ PACS డైరెక్టర్ పిసోడి వెంకటేష్, పార్టీ మండల సీనియర్ నాయకులు తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, యూత్ కమిటీ మండల కన్వీనర్ కొకన్వీనర్ లంక శివ, వాగే కిట్టు, జిలకర గంగరాజు, పూసం రాజేష్, పాండ్రు రాము, పార్టీ ఎస్సీ సెల్ నాయకులు జంగిటి రాము, పొడకలపల్లి శ్రీను, యనబోయిన కొటేశ్వరావు, సోయం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## లొంగుబాటు దిశగా మావోయిస్టులు

- కాంకేర్ లో నలుగురు డీవీసీఎం లతో సహా 21మంది మావోయిస్టుల లొంగుబాటు

**చర్ల, అక్టోబర్ 26 (డిడి 9 వార్త)**

చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గడ్ లోని కాంకేర్ జిల్లా నుండి భారీగా మావోయిస్టుల లొంగుబాటు పర్వం కొనసాగుతోంది. నక్సల్స్ ప్రభావిత కాంకేర్ జిల్లాలోని తడోకి పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని చోటే థాన్సా గ్రామంలో ఆదివారం భద్రతా బలగాలకు మావోయిస్టు పార్టీ కున్వేమరి ఏరియా కమిటీ కి చెందిన మావోయిస్టులు సామూహికంగా తమ ఆయుధాలతో సహా లొంగిపోయారు. ఏరియా కమిటీ నేత ముఖేష్ నాయకత్వంలో నలుగురు డీవీసీఎం (డివిజనల్ కమిటీ మెంబర్) లతో సహా వీరందరూ లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులను గట్టి భద్రత నడుమ అంటగడ్ కు తీసుకెళ్తున్నారు. అక్కడ అధికారికంగా లొంగుబాటును చూపనున్నారు. లొంగిపోయిన వారిలో ఎక్కువమంది రామ్ దేర్ బృందంతో సంబంధం ఉన్నవారు ఉన్నారు. కొన్ని రోజుల క్రితం కామ్ తేడా శిబిరంలో 50 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. కరుడుగట్టిన మావోయిస్టులు లొంగిపోవడంతో ఇదో పెద్ద విజయం గా భద్రత బలగాలు అభివర్ణించాయి.

# ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే సీపీఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**అశ్వాపురం అక్టోబర్ 26 (డిడి9 వార్త)**

సిపిఐ శతవసంతాల ముగింపు ఉత్స వాలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంక టేశ్వరరావు పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించనున్న ఈ చారిత్రక కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సోమవారం అశ్వాపురం మండ లంలోని సీపీఐ కార్యాలయంలో మండల సహాయ కార్యదర్శి మేడపుర సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ కౌన్సిల్ సమావేశానికి కమటం వెంకటే శ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మా ట్లాడారు.




**ఐదు లక్షల మందితో మహాసభ**

డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న పార్టీ వందేళ్ల ఉత్సవాలకు, సుమారు 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు భారతదేశం నలుమూలల నుండే కాకుండా, 40 దేశాల నుండి కూడా ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్రలో ఈ ఉత్సవాలు ఉత్తేజం గా నిలుస్తాయని అన్నారు.

**ప్రతి మండలం నుంచి తరలివెళ్లాలి:**

పార్టీ వందేళ్ల ఉత్సవాలకు సభ్యులు, ప్రజలు వేల సంఖ్యలో ప్రతి మండలం, పట్టణం, గ్రామం నుంచి తరలివెళ్లేందుకు నాయకత్వం జన సమీకరణ, వాహనాల సమీకరణ పైన దృష్టి సారించాలని సూచించారు. ఈ బహిరంగ సభకు అశ్వాపురం మండలం నుంచి కూడా వేలాదిగా ప్రజలు ఖమ్మం తరలాలని ఆయన కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీకి దేశ రాజకీయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉందని ఈ సందర్భంగా కమటం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు

# మనస్థాపంతో గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్య...

**అక్టోబర్ 26 డి డి 9 వార్త వాజేడు.**



గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వాజేడు మండలం పేరూరు గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే పేరూరు గ్రామానికి చెందిన తోట్ల గణేష్ వయసు (24) ఇతనికి ఆరోగ్యం బాగాలేక ఎవరితో సరిగా మాట్లాడకుండా ఏ పని చేయకుండా ఇంట్లో ఉండడం వలన తండ్రి మంద లించడంతో..24.10.2025 రోజున అర్ధరాత్రి 12 గంటలకు గడ్డి మందు తాగగా ఉదయం గమనించిన తల్లి దండ్రులు ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడనుండి ఎంజీఎం ఆస్పత్రికి వరంగల్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ... 25వ తారీకు సాయంత్రం 6 గంటలకు మరణించడం జరిగిందని. మృతుడి తండ్రి తోట్ల ఐలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు..

# బి .ఆర్ .ఎస్ జెండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండ

- **420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్..**
- **వెంకటాపురంలో బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ.**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో వాడవాడనా బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలి..**

**అక్టోబర్ 26 డిడి 9 వార్త వెంకటాపురం. (నూగురు)**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కల్వకుం ట్ల చంద్రశేఖర రావు గారి పిలుపుమే రకు ఈరోజు పార్టీ కార్యాలయం వద్ద సీనియర్ జిల్లా నాయకులు గుడవర్తి నరసింహమూర్తి ఆధ్వర్యంలో గులాబీ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వాడవాడిన గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్క బిఆ ర్ఎస్ కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పని చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలను రైతులను నట్టేట ముంచి మోసం చేసిన దని, రైతులకు యూరియా బస్తాలు అం దించలేని, అసమర్థత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రైతులకు 15000 రైతుబంధు ఇస్తానని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయిం దని, మహిళలకు నెలకి 2500 ఇస్తామని ,కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తామని, మహిళలకు స్కూటీలు ఇస్తామని, ఆరు గ్యారంటీలని .. అమలు చేయలేని 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల కు ఉచిత బస్సు తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు.. అధి కారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు వస్తున్నప్పటికీ గ్రామపంచాయతీలో సర్పంచ్ లేక పాలన కుంటుపడింది.. వీధిలైట్లు లేక పారిశుధ్యం లేక ఇలా చె ప్పుకుంటూ పోతే గ్రామాల్లో ఎక్కడ వేసిన




గొంగడి అక్కడే ఉన్నట్టుగా.. ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, సంవత్సరాలు గడుస్తున్న స్థానిక ఎన్నికలు పెట్టే దమ్ము లేని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డంకులు సృష్టి స్తుందని, ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టిం చిన త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు వస్తాయని.. ఆ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పా లని.. కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త ఎంతో బా ధ్యతగా పనిచేసి స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ముదుంబా శ్రీని వాస్, అధికార ప్రతినిధి ధర్ర దామోదర్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, యువ నాయకులు గద్దం వివేక్, మాచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేందర్, యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని, యూత్ సభ్యులు రాజేష్, నామనసాయి, మాజీ వార్డ్ సభ్యులు కిరణ్, సీనియర్ నాయకులు కన్నా రెడ్డి, మహిళ అధ్యక్షురాలు పెనుమ త్స మాదిరి.. తదితరులు పాల్గొన్నారు..



# సాయిబాబా మందిరాన్ని సందర్శించిన రంగారెడ్డి జిల్లా జడ్జి సాయి భూపతి

- **ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**భద్రాచలం అక్టోబర్ 26 డిడి9 వార్త**

రంగారెడ్డి జిల్లా జడ్జి శ్రీ సాయి భూపతి గారు శనివారం జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరాన్ని సందర్శించా రు. హైదరాబాద్‌లో నివాసముంటు న్న జడ్జి సాయి భూపతిగారికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి లోనికి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కొ మ్మనాపల్లి ఆదినారాయణ, శ్రీ సాయి భూపతి గారిని శాలువాతో సత్కరిం చారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామ్ శర్మ, జడ్జి సాయి భూపతి గారి పేరున గోత్రనామాల తో ప్రత్యేక అర్చన జరిపారు. అర్చన అనంతరం వారికి వేద ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూడా పాల్గొని, జడ్జి గారికి స్వాగతం పలికి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు.

# విద్యారంగ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పి.డి.ఎస్.యూ ఉద్యమం

**ఇల్లందు,అక్టోబర్ 26,(డిడి9 వార్త):**

విద్యారంగ సమస్యలపై ప్రభుత్వ నిర్ల క్ష్యాన్ని నిరసిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) పలు ఉద్యమాలు చేపడుతోందని జిల్లా ప్రధాన కార్యదర్శి జె. గణేష్ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీల్లో జరగబోయే రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవం తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇల్లందు మండలంలోని ప్రభుత్వ PMH హాస్టల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గణేష్ 1972లో ఉస్మా నియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయకుడు జార్జి రెడ్డి నేతృత్వంలో ప్రారం భమైన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం పేద విద్యార్థుల కోసం అండగా నిలిచిందని, ఆ త్యాగంతో ఎరుపెక్కిన జెండా నేటికీ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగిస్తోందన్నారు.

రాష్ట్రంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం, విద్యా ర్థులకు రావలసిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉండటం తీవ్రమైన నిర్లక్ష్య మని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాలలో విష ఆహారం వల్ల విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని, సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయ




న్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడంలో జిల్లా విద్యార్థులు, యువత, మేధావులు, కర్షకులు, కార్మికులు అందరూ చురుకుగా పాల్గొని మద్దతు తెలపాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో బి. భాను ప్రసాద్, ఎ. సాయికుమార్, బి. ప్రశాంత్, వి. అరవింద్, వి. మహేష్ నవీన్, కె. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన ఈత సరదా

**అక్టోబర్ 26 డిడి 9వార్త వాజేడు.**

ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు బాలుడు మృతి చెందిన సంఘటన వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల రాంపూర్ గ్రామ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. బొల్లె జస్వంత్ వయసు ( 13) ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. రాంపూర్ గ్రామ పరిధిలో బొరియల మదు గులోజస్వంత్ తన స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి, ప్రమాదవశాత్తు లోతులోకి వెళ్లడంతో ఈత రాకపో వడంతో ఊపిరాడక మరణించడం జరిగిందని, బాలుడు తండ్రి భీమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు..



# డ్రంక్ అండ్ డ్రైవ్, మాదకద్రవ్యాల కట్టడికి ఏజెన్సీలో విస్తృత వాహన తనిఖీలు

- **యువత భవిష్యత్తు కోసం నిరంతర నిఘా: సీఐ వెంకటప్పయ్య**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 26 (డిడి 9 వార్త )**



ఏజెన్సీ ప్రాంతంలో శాంతి భద్రతలను పటిష్టం చేయడంలో భాగంగా, ముఖ్యంగా యువతను అక్రమ, మత్తుపదార్థాల వినియోగం మరియు రవాణా వైపు మళ్లకుండా అరికట్టేందుకు దుమ్ముగూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటప్పయ్య నేతృత్వంలో పోలీసులు వాహన తనిఖీలను ఉధృతం చేశారు.

యువతలో ఇటీవల పెరిగిపోతున్న 'డ్రంక్ అండ్ డ్రైవ్' (మద్యం సేవించి వాహనాలు నడపడం) ధోరణిని లక్ష్యంగా చేసుకుని, దానిపై ఉక్కుపాదం మోపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విస్తృత తనిఖీల్లో భాగంగా, సీఐ వెంకటప్పయ్య ఆదేశాల మేరకు పోలీస్ బృందాలు ప్రధాన రహదారులపై ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశోధించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటప్పయ్య మాట్లాడుతూ, "మాదకద్రవ్యాల రవాణా మరియు వినియోగాన్ని అరికట్టడానికి నిరంతరంగా నిఘా ఉంటుందని తెలిపారు . ముఖ్యంగా యువత భవిష్యత్తును రక్షించడం మరియు వారిని సరైన మార్గంలో ఉంచడం మా ముఖ్య ఉద్దేశం. యువత 'డ్రంక్ అండ్ డ్రైవ్'కు దూరంగా ఉండాలి," అని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రజల భద్రత, ప్రశాంతత కోసం ఈ తరహా పర్యవేక్షణ, పటిష్ట నిఘా నిరంతరం కొనసాగుతుందని, ఈ తనిఖీల్లో తమతో పాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారని సీఐ వెంకటప్పయ్య తెలిపారు. పోలీసులు తీసుకున్న ఈ చర్యలపై ఏజెన్సీ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# డ్రైనేజీ వ్యవస్థపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

- **పేదల కాలనీల పట్ల గ్రామపంచాయతీ వివక్ష వీడాలి: సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**

**భద్రాచలం, అక్టోబర్ 26 డిడి 9 వార్త**




భద్రాచలం పట్టణ పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థపై గ్రామపంచాయతీకి సమగ్రమైన ప్రణాళిక లేదని, తక్షణమే ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాలని సీపీఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. పేదలు నివసించే కాలనీల పట్ల గ్రామపంచాయతీ అధికారులు వివక్ష చూపుతూ నిధులు కేటాయించడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. సీపీఎం పార్టీ 'మాస్ లైన్' కార్యక్రమంలో భాగంగా సమస్యలపై అధ్యయనం చేస్తూ 13వ వార్డులో నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా అనేక ప్రజా సమస్యలను ప్రజలు పార్టీ బృందం దృష్టికి తీసుకొచ్చారు. ముంపుకు గురైన ఇండ్లు, శిథిలావస్థలో వాటర్ ట్యాంకు 13వ వార్డులోని ద్వారకా నగర్‌లో, ఎమ్మెల్యే గారి ఇంటి వెనుక వీధిలో, చిన్న వర్షానికే డ్రైనేజీ పొంగి ఇండ్లు ముంపుకు గురవుతున్నాయని, ఈ కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బాధితులు పాదయాత్ర బృందానికి తెలిపారు. అలాగే, కుర్రాజులగుట్ట పాల కేంద్రంలో ఉన్న పురాతన వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరి, ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో చుట్టూ నివసిస్తున్న ప్రజలు భయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నారని పేర్కొన్నారు.

**నిధుల కేటాయింపులో వివక్ష**

ఏఎంసీ కాలనీ శివారులో ప్రమాదకరంగా ఉన్న డ్రైను నిర్మాణానికి తక్షణమే నిధులు కేటాయించాలని గడ్డం స్వామి డిమాండ్ చేశారు. పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాలకు గ్రామపంచాయతీ నుండి నిధులు కేటాయించడంలో అధికారులు వివక్ష చూపుతున్నారని, ఇది సరికాదని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ కోసం తక్షణమే ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ఆయన అధికారులను కోరారు.

ఈ పాదయాత్రలో జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకట రామారావు, పి. సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాటం..!

- **స్థానిక సంస్థల ఎన్నికలకు గులాబీ శ్రేణులు సిద్ధం అవ్వండి--బిఆర్ఎస్ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్**

**భద్రాచలం అక్టోబర్ 26, డిడి9 వార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, మాయమాటలపై పోరాటం ఉద్ధృతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళనలకు సిద్ధం కావాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. అబద్ధాల ప్రచారంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు.

ఆదివారం నాడు స్థానిక అంబేద్కర్ సెంటర్లో మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ పతాకాన్ని రావులపల్లి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై పోరాట రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ముఖ్యంగా భద్రాచలం పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం దశల వారీ ఆందోళనలకు శ్రీకారం చుట్టాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం ప్రజల పక్షాన పోరాటం చేసి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ ప్రభుత్వాన్ని నిలదీయాలని రావులపల్లి అన్నారు. అంతేకాక, స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా గులాబీ సైన్యం సిద్ధంగా ఉండాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, అయినాల రామకృష్ణ, రావూరి రవి కిరణ్, కొలిపాక శివ, పసుపులేటి రమేష్, బాడిస నాగరాజు, బాసిపోయిన మోహన్ రావు, కల్లూరి శ్రీరాములు, అంబటి కర్ర కృష్ణ, మురాల డానియల్ ప్రదీప్, జక్కం గోపి, గొల్ల మన్మధరావు, ముత్యాల దినేష్ బాబు, మహిళా విభాగం నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, రవి కుమారి, తెల్లం కామేశ్వరి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల వారీగా భూ సమస్యల పరిష్కారానికి ' ప్రజావాణి'

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం అక్టోబర్ 26 డిడి9 వార్త**



జిల్లా ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసం డివిజన్ల వారీగా ప్రజావాణి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే సబ్ కలెక్టర్ ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించే ఆర్డీవో ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఇతర సమస్యలపై దరఖాస్తులకు సూచన

ఇతర సమస్యలపై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్‌లోని ఇన్వార్డ్ సెక్షన్లో తమ దరఖాస్తులను అందజేసి తప్పనిసరిగా రసీదు పొందగలరని కలెక్టర్ సూచించారు. అందిన దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణ ద్వారా భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# వాజేడు లో మహా ధర్నా ని విజయవంతం చెయ్యండి

- **-పెనుమల్లు రామకృష్ణారెడ్డి**

**వాజేడు, అక్టోబర్ 26:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి లేకపోవడంపై నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మహా ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వాజేడు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి తెలిపారు.

జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశానుసారం, ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి, మాజీ నూగూరు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బోదేబోయిన బుచ్చయ్య పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలు గడిచినా ప్రజలకు ఎటువంటి ఉపశమనం లేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా భద్రాచలం నియోజకవర్గంలో కనీస అభివృద్ధి జరగలేదు. వాజేడు నుండి భద్రాచలం వెళ్లడానికి ఇప్పటికీ 5 నుంచి 6 గంటలు పడుతోంది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు తట్టేడు రోడ్డు మట్టి పనులు, మరమ్మత్తులు ఏవీ జరగలేదు" అని విమర్శించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 9 గంటలకు వాజేడు మండలం మొరుమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అరుణాచలాపురం గ్రామ చివరలో రాస్తారోక్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు

బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ఈ రాస్తారోక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు అని సర్పంచ్ ఫోరమ్ మాజీ అధ్యక్షులు పూసం నరేష్ కుమార్ ,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షులు గొంది రమణారావు ఒక ప్రకటన లో తెలిపారు

# కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన కవిత



**నిజామాబాద్, అక్టోబర్ 26(డిడి9 వార్త):**

నిజామాబాద్‌లో రౌడీషీటర్ రియాజ్ దాడిలో గాయపడి మృతి చెందిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబ సభ్యులను ఆదివారం బ్యాంక్ కాలనీలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు పరామర్శించారు.

ఈ సందర్భంగా ప్రమోద్ చిత్ర పటం వద్ద పూలమాల వేసి నివాళు లర్పించిన ఆమె, కుటుంబ సభ్యుల తో మాట్లాడి ధైర్యం చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన ప్రమోద్ త్యాగం ఎప్పటికీ మరువ లేనిదని ఆమె అన్నారు.

అదేవిధంగా రౌడీషీటర్ రియాజ్‌ను పట్టుకునే క్రమంలో కత్తిపోట్లకు గురై గాయపడిన కానిస్టేబుల్ ఆసిఫ్ను నెహ్రూ నగర్లోని ఆయన నివాసంలో కవిత గారు కలసి పరామర్శించారు.

రియాజ్‌ను పట్టుకునే సమయంలో జరిగిన ఘర్షణ, ఆసిఫ్‌కు తగిలిన గాయాల గురించి ఆరా తీశారు. ప్రజల భద్రత కోసం ప్రాణాలకైనా తెగించి విధి నిర్వహణ చేసిన ఆసిఫ్ ధైర్యసాహసాన్ని ఆమె ప్రశంసించారు.





# పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎక్సైజ్ టెండర్లు

- **74 ఏ4 దుకాణాలకు 1507 దరఖాస్తులు**
- **నేడే స్వరూప్ గార్డెన్‌లో వేలం పాట**

**పెద్దపల్లి, అక్టోబర్ 26 (డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన ఎక్సైజ్ ఏ-4 షాపుల కేటాయింపుల కోసం ప్రభుత్వం ప్రకటించిన టెండర్ల ప్రక్రియలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో టెండర్ల గడువు ఆదివారం నాటికి ముగిసింది. జిల్లా ఎక్సైజ్ అధికారి మహిపాల్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం, మొత్తం 74 ఏ-4 దుకాణాలకు గాను 1507 దరఖాస్తులు అందాయి.



**మండలాల వారీగా దరఖాస్తుల వివరాలు**

పెద్దపల్లి పట్టణం: 25 దుకాణాలకు 40 దరఖాస్తులు

సుల్తానాబాద్: 15 దుకాణాలకు 32 దరఖాస్తులు

రామగుండం: 24 దుకాణాలకు 474 దరఖాస్తులు

మంథని: 15 దుకాణాలకు 286 దరఖాస్తులు

మొత్తంగా గడువు ముగిసే సమయానికి 1507 దరఖాస్తులు నమోదు అయ్యాయని ఆయన తెలిపారు.

**నేడు లాట్ల డ్రా**

సోమవారం (27వ తేదీ) ఉదయం 11 గంటలకు బంధంపల్లి స్వరూప్ గార్డెన్ లో టెండర్ల లాట్ల డ్రా నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ అధికారి తెలిపారు. అన్ని దరఖాస్తు దారులు లేదా వారి అధికృత ప్రతినిధులు ఉదయం 9 గంటలకల్లా వేదికకు హాజరు కావాలి. వచ్చేటప్పుడు రసీదు కం ఎంట్రీ పాస్, చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రం తప్పనిసరిగా తెచ్చుకోవాలని సూచించారు. హాల్లోకి మొబైల్ ఫోన్లను అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.

**డ్రాలో ఎంపికైన వారికి సూచనలు**

డ్రాలో విజయవంతమైన దరఖాస్తుదారులు అదే రోజు లేదా మరుసటి రోజు షాప్ ఎక్సైజ్ పన్ను యొక్క మొదటి వాయిదా చెల్లించాల్సి ఉంటుంది. తర్వాత డిపి ఈఓ కార్యాలయం నుండి షాపు కేటాయింపు నిర్ధారణ లేఖ తీసుకోవాలని తెలిపారు.

**హైకోర్టు ఆదేశాలకు లోబడి వేలం పాట**

మద్యం టెండర్లపై హైకోర్టులో వాదనలు ముగియగా, తీర్పు రిజర్వులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. టెండర్ల గడువు పొడిగింపు పై వివరణను ప్రభుత్వంనుంచి లిఖితపూర్వకంగా సమర్పించాలని హైకోర్టు ఆదేశించినట్లు వివరించారు. హైకోర్టు సూచనల ప్రకారం, సోమవారం లాట్ల డ్రా యథావిధిగా జరుగుతుంది, కానీ తీర్పు నిబంధనలకు లోబడి ఉంటుందని స్పష్టం చేశారు.

**క్రమశిక్షణతో పాల్గొనాలని సూచన**

డ్రా ప్రక్రియను క్రమశిక్షణతో, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి దరఖాస్తుదారు సహకరించాలని జిల్లా ఎక్సైజ్ అధికారి మహిపాల్ రెడ్డి కోరారు. తప్పనిసరిగా నిర్ణీత సమయానికి హాజరుకావాలని, ఆలస్యంగా వచ్చే వారిని చట్టప్రకారం అనుమతించమని స్పష్టం చేశారు.

# రైతును మోసం చేస్తే సహించబోము

- **పత్తి కొనుగోళ్లలో అవకతవకలు జరగొద్దు**
- **అశ్వాపురం సీసీఐ కేంద్రం ప్రారంభంలో హెచ్చరిక**
- **ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**అశ్వాపురం అక్టోబర్ 26 డిడి9 వార్త**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట కొనుగోళ్లలో ఎలాంటి అవకతవకలు జరగడానికి వీల్లేదని, నిబద్ధత పాటించాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కాంట్రాక్టర్లను, అధికారులను హెచ్చరించారు. రైతు చెమట చుక్క కష్టాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

అశ్వాపురం మండలంలోని నెల్లిపాక గ్రామంలో శ్రీ శ్రీరామ జిన్నింగ్ మిల్ లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రభుత్వం పత్తి పంటకు గిట్టుబాటు ధర ఇస్తుందని, రైతులు నష్టపోయే విధంగా ఎవరూ వ్యవహరించవద్దని సూచించారు. "రైతు పండించిన ప్రతి గింజ రైతు చెమట చుక్క కష్టమని, కాంటాలలో తేమ పేరుతో రైతులను మోసం చేస్తే సహించబోము" అని ఆయన గట్టిగా హెచ్చరించారు. రైతులు నిబంధనల మేరకు నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబద్ధతతో పనిచేయాలని, రైతులకు ఏ విషయంలోనూ అన్యాయం జరగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.



# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

- **-వివేక్ వెంకటస్వామి**

**కూకట్పల్లి, అక్టోబర్ 26:**

కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఘనవిజయం సాధించి, అత్యధిక మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అని మంత్రి వివేక్ వెంకటస్వామి విశ్వాసం వ్యక్తం చేశారు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ మద్దతుగా రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి విస్తృత ప్రచారం చేసారు

రెహ్మత్ నగర్ డివిజన్‌లోని హబీబ్ ఫాతిమా నగర్ లో సేవాదళ్ నాయకులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అభ్యర్థి నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

అదే విధంగా మధుర నగర్ కాలనీలో జరిగిన ఇంటింటి ప్రచారంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొని ఓటర్లతో మాట్లాడారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ సీఐఎస్ఎఫ్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన నవీన్ యాదవ్ ప్రజల ఆశీర్వాదమే తన బలం అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, మల్లు రవి నవీన్ యాదవ్‌తో కలిసి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ విస్తృత ప్రచారంలో పాల్గొన్నారు.

ఈ విషయాన్ని గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్ కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు



